640) భూపాళం

ప॥ నిత్యానందులము నిర్మలుల మిదే నేము। సత్యముగ మమ్మాతడు సరి బుట్టించగను॥

చ॥ యెక్కడవోయి వెదకే మిటమీద దైవమును। వొక్కట నంతర్యామై వున్నాడదె।
ఇక్కడ నాతనిగుణా లెన్నేసి చదివేమిక। పక్కన తనదాసులశక్తికి సులభుడు॥

చ॥ యేమేమి వేడుకొనేము యిటమీదట నాతని। నామములు నాలికపై నటించీనదే।

*****************************************************************************************************************



*****************************************************************************************************************

నేమమున నింకా నింతా నెట్టు నిచ్చలు భుజించేమో। కామించి సంసారపుకింకర్య మాతనిదే॥

చ॥ ధ్యానమేమనిసేసేము తలచినందెల్లాను। పూని శ్రీవేంకటేశుడే వుండగాను।
నానాట నిక నేమి నమ్మికతి మనేదేమి।పేని మమ్ము దనకుక్షి బెట్టిపెంచగాను॥